మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 83 | ఆదివారం 16 మార్చి 2025 | ఆదివారం 23 మార్చి 2025 | వెల : 2-00



### రాష్ట్రానికి అన్యాయం జరగకుండా
## డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలి

- ప్రధాని మోదీకి జగన్ లేఖ
- నియోజకవర్గాల పునర్ విభజన ప్రజాస్వామ్య సమాఖ్య స్ఫూర్తిని నిలబెట్టాలి
- లోక్‌సభ లేక రాజ్యసభలో ఏ రాష్ట్రానికీ సీట్ల వాటా తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరగాలి
- దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను
- డీలిమిటేషన్ ద్వారా కొన్ని రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయి
- దాని వల్ల చట్టాల రూపకల్పన, సవరణలలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం ఏమాత్రం ఉండదు
- రాజకీయంగానే కాదు ప్రజల ప్రయోజనాల్ని ఇది దెబ్బతీస్తుంది.

**విజయవాడ**

డీలిమిటేషన్ ప్రతిపాదన ద్వారా దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని, చట్టాల రూపకల్పనలో మన ప్రాధాన్యత అవసరమే లేకుండా పోతుందని చెన్నైలో స్టాలిన్ నేతృత్వంలో విపక్ష నేతల సమావేశం జరుగుతోంది. ఈ సమయంలో ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డీలిమిటేషన్ ప్రక్రియపై - మిగతా3లో

# నెలాఖరులోగా నిధులు తెచ్చుకోవాలి



- కేంద్రంతో సత్వరం సంప్రదింపులు జరపాలి
- ఆర్థిక శాఖకు సీఎం చంద్రబాబు ఆదేశం
- కేంద్ర ప్రాయోజిత పథకాలు, కేంద్ర నిధులపై సమీక్ష

**అమరావతి**

ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తెచ్చుకోవాలని ఆర్థిక శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక శాఖపై శనివారం సీఎం సమీక్ష నిర్వహించారు. కేంద్రప్రాయోజిత పథకాలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో చర్చించారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖలకు నిధులు రావాల్సి ఉందని అధికారులు సీఎంకు వివరించారు. కేంద్రంతో సత్వరం సంప్రదింపులు జరిపి, రావాల్సిన నిధులను మార్చి 31లోగా తెచ్చుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సాధారణంగా ఏటా మార్చి నెలలో కేంద్రం నుంచి రాష్ట్రాలకు అధిక నిధులు వస్తుంటాయి. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న గ్రాంట్లు, పథకాల నిధులను ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఇచ్చేయాలన్న ఉద్దేశంతో కేంద్రం కూడా రాష్ట్రాలకు సహకరిస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం నుంచి ఇప్పటి వరకు కేంద్రం నుంచి ఏపీకి వివిధ పథకాలకు సంబంధించి రూ. 7,000 కోట్ల వరకు నిధులొచ్చాయి. నెలాఖరులోగా మరో రూ. 7,000 కోట్ల నిధులు రావాల్సి ఉందని ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు.

**మంత్రి ఫరూక్‌కు సీఎం పరామర్శ**

మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఫరూక్ ఇంటికి శనివారం బాబు వెళ్లారు. ఇటీవల ఫరూక్ సతీమణి షెహనాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి ఫరూక్, కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించి ధైర్యం చెప్పారు.



### విడదల రజినిపై
## ఏసీబీకేసు

- ఐపీఎస్ జాషువాపైనా
- నిందితులుగా మరిది గోపి, పీఏ రామకృష్ణ
- జగన్ హయాంలో మైనింగ్ వ్యాపారిని బెదిరించి
- రూ.2.20 కోట్లు వసూలు
- కూటమి సర్కారులో బాధితుడి ఫిర్యాదు
- విజిలెన్స్ విచారణలో ఆధారాలు లభ్యం
- కేసు పెట్టాలని ఏసీబీకి సర్కారు ఆదేశం

### ఆ వార్తలు కేవలం
## ఊహాగానాలు..

- లేఖ విడుదల చేసిన జనసేన
- చెన్నైలో డీలిమిటేషన్ సమావేశంపై జనసేన క్లారిటీ
- డీలిమిటేషన్ మీటింగ్‌కు జనసేన తరపున ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం
- ఈ సమావేశంలో జనసేన నుంచి ఎవరు హాజరుకాలేదని పార్టీ స్పష్టీకరణ
- ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా లేఖ విడుదల

జనసేన

**అమరావతి**

చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన డీలిమిటేషన్ మీటింగ్‌కు ఏపీ నుంచి జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం జరుగుతోంది. కానీ, ఈ సమావేశంలో జనసేన తరపున ఎవరు హాజరుకాలేదు. ఇదే విషయమై జనసేన పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా ఒక లేఖను విడుదల చేసింది. తాము సీఎం స్టాలిన్ నిర్వహించిన డీలిమిటేషన్ మీటింగ్‌కు హాజరైనట్లు వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని ఈ లేఖ ద్వారా స్పష్టం చేసింది. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)పై శనివారం చెన్నైలో డీఎంకే పార్టీ అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జనసేన పార్టీకి ఆహ్వానం పంపించింది. అయితే ఈ భేటీకి హాజరుకాలేమని జనసేన ప్రతినిధులు సమాచారం - మిగతా3లో



### సొంత దేశంలోనే రాజకీయ అధికారాలు కోల్పోతాం

- డీలిమిటేషన్‌పై స్టాలిన్
- నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పార్టీలు తీర్మానం
- ప్రస్తుతానికి జనాభాప్రాతిపదికన జరిగే డీలిమిటేషన్‌తో కొన్ని రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుంది
- కేంద్రం చేపట్టే చర్యలపై పోరాటానికి ప్రత్యేకంగా జేఏసీ ఏర్పాటు
- జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుంది

### ఆ విజయానికి
## కారణం చంద్రబాబే



- 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారు
- ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారు
- ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు
- రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారు
- ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం

**కర్నూలు**

రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణంలో భాగంగా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫాం పాండ్ నిర్మాణ పనులకు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. దేశం మొత్తం ఏపీ వైపు చూస్తోందన్నారు. కష్ట సమయంలో కూటమిని గెలిపించారని.. 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారన్నారు. ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారని.. ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జాతీయ ఉపాధి - మిగతా3లో



### చైనా దురాక్రమణను భారత్ ఎన్నటికీ అంగీకరించబోదు

- కేంద్రం స్పష్టీకరణ
- లఢఖ్ భూభాగంలోని కొన్ని ప్రాంతాల్లో కౌంటీలను ఏర్పాటు
- కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో చైనా చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా తమకు సమాచారం ఉందని వెల్లడి
- చైనా పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణను భారత్ చట్టబద్ధం చేయబోదు

### సిఫార్సు లేఖలపై తెలంగాణ ప్రజాప్రతినిధుల
## శ్రీవారి దర్శనం

మార్చి 25 మరియు మార్చి 30వ తారీఖుల్లో శ్రీవారి ఆలయంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం సోమవారం అనగా మార్చి 24వ తారీఖు నుండి అమలులోకి రానుంది. ఇందులో భాగంగా ఆదివారం నాడు సిఫార్సు లేఖలు స్వీకరించడం జరుగుతుంది. అయితే ఇదివరకే టీటీడీ ప్రకటించిన విధంగా ఈనెల 30వ తారీఖున - మిగతా3లో

# సొంత దేశంలోనే రాజకీయ అధికారాలు కోల్పోతాం

**చెన్నై :** కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని చెన్నైలో సమావేశమైన దక్షిణాది రాష్ట్రాల్లోని కొన్ని పార్టీలు తీర్మానించాయి. ఒక జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని నిర్ణయించాయి. ప్రస్తుతానికి జనాభాప్రాతిపదికన జరిగే డీలిమిటేషన్‌తో కొన్ని రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని భావించాయి. అందుకే పాతికేళ్ల పాటు ఈ డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు చేసిన కొన్ని తీర్మానాలను సమావేశానికి హాజరైన నేతలు చర్చించి ఆమోదించాయి. కేంద్రం చేపట్టే చర్యలపై పోరాటానికి ప్రత్యేకంగా జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్టు నిర్ణయించారు. వివిధ పరిస్థితులు కారణంగా వివిధ పార్టీలు సమావేశానికి రాలేకపోయాయని నేతలు వివరించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వైసీపీ కూడా కూడా ఈ సమావేశానికి రాలేకపోయిందని అన్నారు. ఆ పార్టీ తమతోనే ఉందని ఎంపీ కనిమొళి ప్రకటించారు. వచ్చే సమావేశానికి ఆ పార్టీ కచ్చితంగా వస్తుందని అభిప్రాయపడ్డారు. రెండో సమావేశం హైదరాబాద్‌లో పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాలిన్‌కు విజ్ఞప్తి చేశారు. మిగతా నేతలతో చర్చించి ఓ నిర్ణయానికి వద్దామని ఆయనకు స్టాలిన్ సూచించారు. జేఏసీని ఎవరు లీడ్ చేయాలనే వాటిపై త్వరలోనే క్లారిటీ వస్తుందని నేతలు తెలిపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందనే అంశంపై చర్చించేందుకు తమిళనాడు రాజధాని చెన్నైలో అధికార పార్టీ అయిన డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఈ సమావేశంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మాట్లాడారు. జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆయన ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు.డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష సమావేశం చరిత్రాత్మకంగా నిలిచిపోతుంది. ప్రస్తుత జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలి. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం తగ్గితే, అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం కూడా తగ్గుతుంది. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతి లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి



వస్తుంది. రైతులకు మద్దతు తగ్గుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ కొత్త పరిణామాలతో సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతాం” అని సిఎం స్టాలిన్ వ్యాఖ్యానించారు.తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. న్యాయబద్ధంగా, పారదర్శకంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. “జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణ భారత రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయి. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించలేదు సరికదా, ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డాం” అని అన్నారు.చెన్నై వేదికగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు హాజరయ్యారు.

తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పంజాబ్, కేరళ రాష్ట్రాల ముఖ్యమంత్రులు భగవంత్ మాన్, పినరయి విజయన్, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంతకుముందు కూడా చెప్పారు. అయితే ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ తరపున ఏ పార్టీ రాకపోవడం గమనార్హం. అధికారంలోని టిడిపి, జనసేన పార్టీలు బిజేపీతో కూటమిలో ఉండగా.. రాష్ట్ర అధికారాల కోసం వైసీపీ కూడా హాజరుకాకపోవడం ఆశ్చర్యకరం.మరోవైపు ఈ సమావేశంపై బిజేపీ విమర్శలు చేసింది. నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నారని బిజేపీ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ ఆరోపించారు. కావేరీ జలాలు, ఇతర కీలక అంశాలపై ఇలాంటి అఖిలపక్ష సమావేశాలు ఎందుకు నిర్వహించట్లేదని ఆమె ప్రశ్నించారు.

# అప్పుడు కూడా జడ్జి యశ్వంత్ ఇంట్లో నోట్ల కట్టల కుప్ప!

**న్యూఢిల్లీ:** జస్టిస్ యశ్వంత్ వర్మ.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన పేరు. భారీ అవినీతి ఆరోపణ నడుమ యశ్వంత్ పేరు ఇప్పుడు ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న యశ్వంత? వర్మ ఇంట్లో ఇటీవల అగ్ని ప్రమాదం జరగ్గా, అక్కడ పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించాయని ఒకవైపు ఆరోపణలు.. వీటి విలువ కోట్ల రూపాయిలు ఉంటుందని మరొవైపు అంచనాలు. ఒకవైపు జస్టిస్ ఇంట్లో ఏమీ నగదు దొరకలేదని ఢిల్లీ అగ్ని మాపక చీఫ్ అన్నట్లు ఒకవైపు, తాను అనలేదని మళ్లీ మరొకవైపు. ఇవే వార్తలు గత రెండు రోజుల నుంచి. చక్కర్లు కొడుతున్నాయి. అంటే ఈ కేసుపై సమగ్ర దర్యాప్తు జరిగితేనే అసలు విషయం బయటకురాదు. న్యాయవవస్థలో ఉన్న ఒక జడ్జిపై ఆరోపణ వచ్చినప్పుడు దాన్ని ‘లెక్క సరిచేసుకునే’ బాధ్యత సదరు జడ్జిపై కూడా ఉంటుంది. ఇప్పటివరకూ జస్టిస్ యశ్వంత్ వర్మ నుంచి ఒక్క మాట పెదవి దాటలేదు.




మరి ఆయన మౌనం పాటిస్తున్నారా.. వెనుక ఉండి ఏమైనా ‘ కథ’ నడిపిస్తున్నారా అనేది కూడా ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది.

2018లోనే వర్మపై సీబీఐ ఎఫ్ఐఆర్..!

తాజాగా జరిగింది ఒకటైతే,. 2018లో జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదైంది. సింబాలి సుగర్ మిల్స్ కుంభకోణానికి సంబంధించి యశ్వంత్ పై కేసు ఫైల్ చేసింది సీబీఐ. దానికి ఆ సమయంలో యశ్వంత్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా వ్యవహరించారు. ఆ సమయంలో యశ్వంత్ వర్మ ఇంట్లో లెక్కల్లో చూపని భారీ నగదు దొరకడంతో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అయితే 2012 సంవత్సరంలో జనవరి, మార్చి నెలల మధ్యలో ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్(ఓబీసీ)కి సింభోలి షుగర్ మిల్స్ వందల కోట్లలో టోకరా వేసి ఘటన అప్పట్లో సంచలనమైంది.. సదరు బ్యాంకును మోసం సుమారు రూ. 148.59 కోట్లను అక్రమ మార్గంలో సింభోలి షుగర్ మిల్స్ ఖాతాలోకి మళ్లించారు. 5వేలు మంది రైతులకు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి బ్యాంక్ రుణానికి వెళ్లి, ఆ రైతుల పేర్లతో తప్పుడు పత్రాలు(కేవైసీ) సృష్టించి మోసానికి తెరలేపారు సింభోలి షుగర్ మిల్స్.

# చైనా దురాక్రమణను భారత్ ఎన్నటికీ అంగీకరించబోదు



సరిహద్దుల్లో చైనా దుందుడుకు వ్యవహారశైలిపై భారత్ మరోసారి మండిపడింది. తమ భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేసింది. కాగా, సరిహద్దు వివాదం పరిష్కారానికి చర్చల దిశగా ప్రయత్నాలు జరుగుతుంటే.. చైనా మాత్రం కవ్వింపులకు పాల్పడుతోంది. లఢఖ్ భూభాగంలోని కొన్ని ప్రాంతాల్లో కౌంటీలను ఏర్పాటు చేస్తోంది. ఈ విషయంపై ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చైనా కౌంటీల నిర్మాణంపై కేంద్రానికి సమాచారం ఉందా..? అంటూ అడిగారు. ఈ ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్దన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో చైనా చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా తమకు సమాచారం ఉందని వెల్లడించారు. భారత భూభాగాన్ని చైనా అక్రమంగా ఆక్రమించడాన్ని భారత ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. చైనా పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణను భారత్ చట్టబద్ధం చేయబోదన్నారు.

## విమానాలు సమయానికి రావట్లేదు.. ఎయిర్ ఇండియాపై సుప్రియా సూలే అసహనం





దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా సేవలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొన్న ఈ మధ్య విమానంలో విరిగిపోయిన సీటును తనకు కేటాయించారంటూ కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఎయిర్ ఇండియాపై మండిపడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కూడా ఎయిర్ ఇండియా సేవలపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే సైతం అసహనం వ్యక్తం చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు సమయానికి రావట్లేదని ఆమె ఆరోపించారు. తాను గంటలకుపైగా వేచి ఉండాల్సి వచ్చిందంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ‘ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. మేం ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాము.. అయినప్పటికీ విమానాలు సమయానికి రావు. ఆలస్యం కారణంగా పిల్లలు, సీనియర్ సిటిజన్స్, నిపుణులు ఇలా ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేను ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన %ూ×%0508 విమానంలో ప్రయాణించా. దీని కోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి. విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలి’ అని ఆమె ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

**విరిగిపోయిన సీటు ఇచ్చారు..**

విమానంలో విరిగిపోయిన సీటును తనకు కేటాయించినందుకు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ గత నెల ఎయిర్ ఇండియాపై మండిపడ్డారు. ప్రయాణికుల నుంచి పూర్తి చార్జీలను వసూలు చేసి వారికి విరిగిపోయిన సీట్లను కేటాయించడాన్ని అనైతిక చర్యగా ఆయన అభివర్ణించారు. విమాన ప్రయాణంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. దీనికి వెంటనే ఎయిర్ ఇండియా స్పందించి మంత్రికి క్షమాపణలు చెప్పింది. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరింది. తన అనుభవాన్ని చౌహాన్ వివరిస్తూ పూసాలో జరగనున్న రైతుల ప్రదర్శన శాలను, ప్రారంభించి కురుక్షేత్రలో ప్రకృతి సేద్యం మిషన్ సమావేశంలో పాల్గొనేందుకు తాను భోపాల్ నుంచి ఢిల్లీకి విమానంలో ప్రయాణించానని తెలిపారు. తనకు కేటాయించిన సీటులో కూర్చోగా అది విరిగిపోయి, కుంగిపోయి ఉండడాన్ని గమనించానని ఆయన చెప్పారు. ఇక ఆ తర్వాత బీజేపీ నేత జైవీర్ షెర్గిల్ సైతం ఎయిర్ ఇండియా సేవలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిర్ ఇండియాకు ‘చెత్త ఎయిర్‌లైన్స్’ విభాగంలో ఆస్కార్ అవార్డు ఇవ్వాలంటూ వ్యాఖ్యానించారు. సంస్థ అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని వ్యాఖ్యానించారు. ‘చెత్త ఎయిర్‌లైన్స్ విభాగంలో ఎయిర్ ఇండియా అన్ని రికార్డులను బద్దలు కొట్టింది. ఈ విభాగంలో ఎయిర్‌లైన్స్‌కు ఆస్కార్ అవార్డు ఇవ్వాలి. విరిగిన సీట్లు, చెత్త సిబ్బంది, దయనీయమైన గ్రౌండ్ సపోర్ట్ స్టాఫ్..’ అంటూ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## బుల్లెట్లను పెనంపై వేడి చేసిన పోలీస్ అధికారి.. తర్వాత ఏం జరిగిందంటే?



**తిరువనంతపురం:** ఖాళీ బుల్లెట్లను పెన్నంపై వేడి చేసేందుకు పోలీస్ అధికారి ప్రయత్నించాడు. వాటిల్లో గన్‌పౌడర్ ఉండటంతో పేలుడు సంభవించింది. అయితే మంటలు వ్యాపించక పోవడంతో ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు ఈ సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. కేరళలోని కొచ్చిలో ఈ సంఘటన జరిగింది. మార్చి 10న త్రిపుణితురలోని కొచ్చి సిటీ పోలీసులకు చెందిన ఆర్మ్‌డ్ రిజర్వ్ క్యాంపులోని కిచెన్‌లో ఖాళీ బుల్లెట్లను పెన్నంపై వేడి చేసేందుకు ఒక పోలీస్ అధికారి ప్రయత్నించాడు. వాటిల్లో గన్‌పౌడర్ ఉండటంతో పేలుడు సంభవించింది. గ్యాస్ సిలిండర్లు ఉన్న ఆ కిచెన్‌లో మంటలు వ్యాపించకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ నేపథ్యంలో ఆ అధికారి నిర్లక్ష్యంపై అంతర్గతంగా దర్యాప్తు జరుపుతున్నారు.

కాగా, పోలీసు అధికారులు, ప్రముఖుల అంత్యక్రియల కోసం గన్‌పౌడర్ ఉన్న ఖాళీ బుల్లెట్లను వినియోగిస్తారని పోలీస్ అధికారి తెలిపారు. తుప్పు పట్టిన వాటిని వినియోగించేందుకు ఎండలో ఉంచుతారని చెప్పారు.

మరోవైపు ఒక పోలీస్ అధికారి అంత్యక్రియల కోసం ఖాళీ బుల్లెట్లను ఎస్ఐ సిద్ధం చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. అయితే కాస్త తుప్పుపట్టిన వాటిని ఎండలో ఉంచడం బదులుగా పెన్నంపై ఆయన వేడి చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో వేడికి ఖాళీ బుల్లెట్లలో ఉన్న గన్‌పౌడర్ వల్ల పేలుడు సంభవించినట్లు వివరించారు. గ్యాస్ సిలిండర్లు ఉన్న ఆ కిచెన్‌లో మంటలు పెద్దగా వ్యాపించకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్స్‌పై కేంద్రం కొరడా



ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్లపై కేంద్రం కొరడా ఝుళిపించింది. జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు అక్రమ ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థల 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశారని.. దాదాపు 2,400 బ్యాంక్ ఖాతాలను అటాచ్ చేసినట్లుగా ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది. రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు పేర్కొంది. మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌తో అప్రమత్తంగా ఉండాలని.. వాటిని ఎవరూ వినియోగించొద్దని డీజీజీఐ సూచించింది. కొన్ని సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాన్ని దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై చర్యలు తీసుకున్నామని.. 357 వైబ్‌సైట్స్‌ని ఐటీశాఖ సమన్వయంతో బ్లాక్ చేసినట్లు మంత్రిత్వశాఖ పేర్కొంది. బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా వేసినట్లు పేర్కొంది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టి.. వారికి సంబంధించిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నది. చాలామంది బాలీవుడ్ ప్రముఖులు, క్రికెటర్లు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ ఈ ప్లాట్‌ఫామ్స్‌కు ప్రచారం నిర్వహిస్తున్నట్లుగా గుర్తించినట్లు పేర్కొంది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఆ ప్లాట్‌ఫామ్స్ వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీసే అవకాశం ఉందని.. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. జీఎస్టీ చట్టం ప్రకారం.. ఆన్‌లైన్ గేమింగ్‌కు 28శాతం జీఎస్టీ విధిస్తున్నారు. ఈ రంగంలో పని చేస్తున్న సంస్థలు జీఎస్టీ కింద రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. రాబోయే ఐపీఎల్ సీజన్‌తో సహా చట్టవిరుద్ధమైన గేమింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు మరింత కఠిన చర్యలు ఉంటాయని పేర్కొంది.

## డీలిమిటేషన్ మెడపై వేలాడుతున్న కత్తి కేరళ సీఎం విజయన్



డీలిమిటేషన్ అంశంపై చెన్నైలో విపక్షాల నేతలు సమావేశమయ్యారు.
తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. డీలిమిటేషన్‌పై న్యాయ పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేరళ సీఎం పీ విజయన్ మాట్లాడారు. పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ అంశంపై మెడపై వేలాడుతున్న కత్తిలా ఉందన్నారు. ఎవరితోనూ చర్చించకుండానే డీలిమిటేషన్ అంశంపై బీజేపీ అడుగులు వేసిందని ఆరోపించారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకమని, ప్రజాస్వామ్య ప్రక్రియకు విరుద్ధమని అభివర్ణించారు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల డీలిమిటేషన్ జరిగితే సీట్లు తగ్గుతాయన్నారు. బీజేపీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఓ వీడియో సందేశంలో జేఏసీ సమావేశం చాలా కీలకమైందన్నారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్.. జనాభాను నియంత్రించే రాష్ట్రాలకు అన్యాయమన్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేయకూడదనేది తమ డిమాండ్ అన్నారు. అన్ని సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలతో సవివరంగా చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో డీలిమిటేషన్‌పై నేతలు తీర్మానం చేశారు. డీలిమిటేషన్ అంశంపై ప్రజాస్వామ్య పద్ధతిలో అన్ని వాటాదారులతో సవివరమైన చర్చలు జరపాలని తీర్మానం డిమాండ్ చేశారు. 42వ, 84వ, 87వ రాజ్యాంగ సవరణలను పరిరక్షించాలని.. అందులో జనాభా నియంత్రణ చర్యలు అమలు చేయబడినట్లుగా నేతలు పేర్కొన్నారు. తద్వారా దేశ జనాభాను నియంత్రించవచ్చని.. జనాభా నియంత్రణ చేసిన రాష్ట్రాలను శిక్షించకూడదని నేతలు పేర్కొన్నారు. జేఏసీ తర్వాతి మీటింగ్ హైదరాబాద్‌లో జరుగనున్నది. ఇంకా తేదీ ఖరారు కాలేదు. సమావేశంలో డీఎంకే ఎంపీ కనిమొళి మాట్లాడుతూ ప్రతిపాదిత డీలిమిటేషన్‌లో పారదర్శకత లోపించిందని, ఇందుకు సంబంధించి వివిధ వాటాదారులతో ఎలాంటి చర్చ జరగలేదని అన్నారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంట్ స్థానాలపై విధించిన నిషేధాన్ని మరో 25 ఏళ్ల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు.

# ఆ వార్తలు కేవలం ఊహాగానాలు..

-మొదటిపేజీ తరువాయి

అందజేశారు. ఈ సమావేశానికి జనసేన హాజరైనట్లు వచ్చిన వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని ఆ పార్టీ అగ్ర నేతలు తేల్చిచెప్పారు. వేర్వేరు కూటములుగా ఉన్నందున ఈ సమావేశంలో పాల్గొనడం లేదని మర్యాదపూర్వకంగా తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై వారి అభిప్రాయాలు వారికి ఉన్నట్లే.. ఈ అంశంపై తమ విధానం తమకు ఉందని అన్నారు. ఈ విషయంపై తమ విధానాన్ని త్వరలో వెల్లడిస్తామని జనసేన అగ్రనేతలు స్పష్టం చేశారు.

ఈ అఖిలపక్ష సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానం అందిందని, కానీ తాము హాజరు కాలేమని సమాచారం అందించినట్లు పేర్కొంది. వేర్వేరు కూటములుగా ఉన్నందున సమావేశంలో పాల్గొనడం కూదరదని మర్యాదపూర్వకంగా తెలియజేయాలని తమ అధినేత పవన్ కల్యాణ్ సూచన మేరకు వారికి సమాచారం ఇచ్చినట్లు జనసేన పేర్కొంది. ఇక డీలిమిటేషన్ పై వారికి ఒక అభిప్రాయం ఉన్నట్లే, తమకు ఓ విధానం ఉందని, ఈ విషయాన్ని సరైన వేదికపై వెల్లడిస్తామని లేఖలో పేర్కొనడం జరిగింది.

ఇదిలాఉంటే... కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ ను తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 2026 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పూనర్విభజనను అంగీకరించడం లేదు. ఇదే విషయమై జాతీయ స్థాయిలో ఉద్యమించేందుకు స్టాలిన్ సిద్ధమవుతున్నారు. ఇందుకోసం దక్షిణాది రాష్ట్రాల ప్రజా ప్రతినిధుల మద్దతు కూడగడుతున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు చెన్నైలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి హాజరైన విషయం తెలిసిందే.

కేంద్ర ప్రభుత్వ విధానంపై నేతల చర్చ..

తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యమంత్రులు, ప్రతిపక్షాల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీకి తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. కేరళ సీఎం పినరయి విజయన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు. వీరంతా నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి కలిగే నష్టాలపై చర్చించారు. డీలిమిటేషన్‌పై కేంద్ర ప్రభుత్వ విధానాలను నేతలు తప్పు పట్టారు. కేంద్రానికి వ్యతిరేకంగా ఎలా కలిసి వెళ్లాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు.

# రాష్ట్రానికి అన్యాయం జరగకుండా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. నియోజకవర్గాల పునర్ విభజన ప్రజాస్వామ్య సమాఖ్య స్ఫూర్తిని నిలబెట్టాలన్నారు. లోక్‌సభ లేక రాజ్యసభలో ఏ రాష్ట్రానికీ సీట్ల వాటా తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరగాలని కోరారు. ప్రతి ప్రాంతం యొక్క గొంతకకు సమాన ప్రాధాన్యం కల్పించేలా చూడాలని ప్రధాని మోదీకి రాసిన లేఖలో వైఎస్ జగన్ పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభలో ఏ రాష్ట్రానికి ప్రాతినిథ్యం తగ్గకూడదు. సీట్ల సంఖ్య విషయంపై కేంద్రం దక్షిణాదికి అన్యాయం జరగకుండా చూడాలి. దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. డీలిమిటేషన్ ద్వారా కొన్ని రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయి. దాని వల్ల చట్టాల రూపకల్పన, సవరణలలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం ఏమాత్రం ఉండదు. రాజకీయంగానే కాదు ప్రజల ప్రయోజనాల్ని ఇది దెబ్బతీస్తుంది. డీలిమిటేషన్ ప్రక్రియ జరిగితే కనుక ఏ ప్రాంతానికి అన్యాయం జరగకుండా జాగ్రత్తగా చేయాలి. 84వ రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్ ప్రక్రియ జరగనుంది. 2026 నాటికి ఈ ప్రక్రియ పూర్తి కావాలి. కోవిడ్19 కారణంగా 2021లో ప్రారంభించాల్సిన జనాభా లెక్కలు తేల్చలేదు. జనాభా సర్వే లెక్కలు తేల్చిన తరువాత నియోజకవర్గాల పునర్ విభజన ప్రక్రియ ఉంటుంది. జనాభా నియంత్రణ కోసం పలు రాష్ట్రాలు అనేక విధానాలు అమలు చేశాయి. దీని వల్ల వివిధ రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల హెచ్చుతగ్గులున్నాయి. దేశవ్యాప్తంగా జనాభా వృద్ధి ఒకే తరహాలో లేదు. దీని వల్ల డీమిలిటేషన్ ఆందోళనకు దారి తీస్తోంది. 42, 84వ రాజ్యాంగ సవరణల ద్వారా ఆయా రాష్ట్రాలకు సీట్ల కేటాయింపును నిలిపేశారు. దేశ జనాభాలో ఆయా రాష్ట్రాల వాటా 1971 నాటి స్థాయికి



చేరుకుంటుందని భావించారు. కానీ, 2011 జనాభా లెక్కలు చూస్తే జనాభా వృద్ధి, దాని అంచనాలు అన్ని రాష్ట్రాల్లో ఒకేలా లేవు. 1971, 2011 మధ్య 40 ఏళ్లలో దేశ జనాభాలో దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గింది. 1971 లెక్కల ప్రకారం దక్షిణాది రాష్ట్రాల జనాభా వృద్ధి రేటు 24.08 శాతం, 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా వృద్ధి రేటు 20.88 శాతం. ఇప్పుడున్న జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని డీలిమిటేషన్ ప్రక్రియ జరిగితే దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. దామాషా ప్రకారం అన్ని రాష్ట్రాలకు సీట్ల పెరుగుదల అంశాన్ని దృష్టిలో ఉంచుకుని డీలిమిటేషన్ చేపడతామని హోం మంత్రి అమిత్‌షా హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు. ఆర్టికల్ 81 (2) (ఎ) ప్రకారం జనాభా ప్రాతిపదికన ఆయా రాష్ట్రాలకు సీట్ల కేటాయింపు జరగాలి. ఈ నిబంధనతో హోంమంత్రి అమిత్‌షా ఇచ్చిన హామీని అమలులో అడ్డంకులు ఏర్పడతాయి. అందువల్ల దామాషా ప్రకారం ప్రతి రాష్ట్రానికి సీట్ల కేటాయింపుపై రాజ్యాంగ సవరణ చేయాలి. దాంతో ఆయా రాష్ట్రాల ప్రాతినిథ్యం తగ్గుతుందనే అంశం ఉత్పన్నం కాదు అని లేఖలో జగన్ పేర్కొన్నారు.

# విడదల రజినిపై ఏసీబీ కేసు

**అమరావతి,**

వైసీపీ పాలనలో మైనింగ్ వ్యాపారిని బెదిరించి, రూ.2.20 కోట్లు వసూలు చేసిన వ్యవహారంలో మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజినిపై ఏసీబీ ఎట్టకేలకు కేసు నమోదు చేసింది. నాడు ఆమె అరాచకాలకు కొమ్ముకాసిన ఐపీఎస్ అధికారి జాషువాను ఈ కేసులో రెండో నిందితుడిగా చేర్చింది. అలాగే డబ్బుల కోసం మైనింగ్ వ్యాపారిని బెదిరించిన విడదల రజిని మరిది గోపితో పాటు ఆమె వ్యక్తిగత సహాయకుడు దొడ్డ రామకృష్ణను నిందితులుగా పేర్కొంది. అవినీతి నిరోధక శాఖలోని సెంట్రల్ ఇన్వెస్టిగేటివ్ యూనిట్(సీఐయూ) శనివారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7, 7ఏతో పాటు ఐపీసీలోని 384, 120బీ, బీఎన్ఎస్ఎస్ 173, 176 కింద నలుగురిపై అభియోగాలు నమోదు చేసింది.

**ఇదీ కేసు..**

గత వైసీపీ ప్రభుత్వంలో చిలకలూరిపేట నియోజకవర్గం ఎడ్లపాడు మండలం విశ్వనాథునికండ్రిగలో ఉన్న లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ యజమాని నల్లపనేని చలపతిరావును విడదల రజిని బెదిరించారు. ఐదు కోట్ల రూపాయలు ఇవ్వాలంటూ వ్యక్తిగత సహాయకుడు దొడ్డ రామకృష్ణ ద్వారా డిమాండ్ చేయించారు. ఆ తర్వాత అప్పటి గుంటూరు జిల్లా విజిలెన్స్ అధికారి జాషువాతో పాటు తన మరిది గోపిని రంగంలోకి దించారు.

అయితే అన్ని అనుమతులూ తీసుకునే 10.163 హెక్టార్లలో మైనింగ్ చేస్తున్నామని, అక్రమాలకు పాల్పడలేదని, డబ్బులు ఎందుకు ఇవ్వాలని చలపతిరావు అభ్యంతరం చెప్పారు. దీంతో.. 'ఎమ్మెల్యే అడిగితే ఇవ్వాల్సిందే. లేదంటే 50 కోట్ల రూపాయలు జరిమానా తప్పదు' అంటూ ఐపీఎస్ అధికారి జాషువా బెదిరించారు. తన బృందంతో పాటు మైనింగ్, రెవెన్యూ అధికారులతో కలిసి 2020 సెప్టెంబరు 20న తనిఖీలు చేశారు. ఆ తర్వాత గుంటూరులోని తన కార్యాలయంలో జరిమానా విధించేందుకు అనుకూలంగా నివేదిక సిద్ధం చేయించారు. ఆ తర్వాత మరోసారి చలపతిరావును బెదిరించి బేరమాడారు. విధిలేని పరిస్థితుల్లో రెండు కోట్ల రూపాయలు ఇచ్చేందుకు చలపతిరావు అంగీకరించారు. 2021 ఏప్రిల్ 4న రాత్రి 11గంటల ప్రాంతంలో చిలకలూరిపేటలోని విడదల రజిని ఇం ట్లో ఆమె మరిది గోపి చేతికి రెండు కోట్ల రూపాయల నగదు ఇచ్చారు. అయితే తమకు చెరో పది లక్షలు ఇవ్వాలంటూ చలపతిరావును గోపి, జాషువా డిమాండ్ చేశారు. దీంతో





వ్యాపార భాగస్వామి నంబూరి శ్రీనివాసరావు, పెరవలి నాగవంశీ ద్వారా విడదల గోపికి చిలకలూరిపేటలో, జాషువాకు గుంటూరులో వారు అడిగినంత మొత్తం అందజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విడదల రజిని, జాషువాపై బాధితుడు చలపతి రావు ఈ మేరకు ఫిర్యాదు చేశారు.

**మొదట విజిలెన్స్‌తో విచారణ**

చలపతిరావు ఫిర్యాదుపై విచారించి వాస్తవాలు వెలికితీసి నివేదిక ఇవ్వాలంటూ కూటమి ప్రభుత్వం విజిలెన్స్ అధికారులను ఆదేశించింది. దీంతో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారు. అప్పట్లో జాషువాతో పాటు తనిఖీలకు వెళ్లిన అధికారుల వాంగ్మూలాలు తీసుకున్నారు. జాషువా చెబితేనే తాము వెళ్లామని, విజిలెన్స్ ప్రధాన కార్యాలయానికి ఈ వ్యవహారం గురించి తెలియదని అధికారులు వెల్లడించారు. దీంతో గ్రామస్థులు ఎవరూ స్టోన్ క్రషర్‌పై ఫిర్యాదు చేయలేదని, మాజీ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకే జాషువా బెదిరించారని విజిలెన్స్ తేల్చింది. డబ్బులు చేతులు మారినట్లు ఆధారాలతో సహా నివేదిక ఇచ్చింది. దీంతో ఫిబ్రవరి 10న కేసు నమోదు చేయాలని ఏసీబీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

**జాషువాపై చర్యలకు సిఫారసు**

చట్టాన్ని ఉల్లంఘించిన ఐపీఎస్ అధికారి జాషువాపై చర్యకు విజిలెన్స్ సిఫారసు చేసింది. ఆలిండియా సర్వీస్ రూల్స్ 1970 ప్రకారం జాషువా చాలా పెద్ద తప్పు చేశారని పేర్కొంది. సివిల్ సర్వీస్ అధికారి చట్టాన్ని పక్కనబెట్టి, పైఅధికారుల అనుమతి లేకుండా అధికార పార్టీ నేతల స్వప్రయోజనాల కోసం పనిచేయడాన్ని నేరంగా పరిగణించింది. ఎలాంటి ఫిర్యాదు లేకున్నా మైనింగ్ వ్యాపారిని బెదిరించడంతో పాటు పది లక్షల రూపాయలు తీసుకోవడంపై చర్య తీసుకోవచ్చని పేర్కొంది. వైసీపీ హయాంలో కృష్ణా, చిత్తూరు ఎస్పీగా పనిచేసిన జాషువా ఆ పార్టీ నేతల అరాచకాలకు వంతపాడినట్టు ఆరోపణలున్నాయి.

**నాడు ఎన్నో అరాచకాలు**

జగన్ అరాచక పాలనలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, కొందరు ఐపీఎస్‌లు మాఫియాగా ఏర్పడి వ్యాపారస్తుల్ని బెదిరించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎవరు వ్యాపారాలు చేసుకోవాలన్నా ఆ పార్టీ నేతలకు కప్పం కట్టి తీరాల్సిందే. బిహార్ లాంటి చోట్ల నడిచే దందాకు ఏపీలో కొందరు మంత్రులు తెరతీశారు. సకల శాఖల మంత్రిగా పేరున్న నాయకుడి అండదండలతో రెచ్చిపోయారు. అలాంటి మంత్రుల్లో విడదల రజిని ఒకరు. విదేశాల నుంచి వచ్చి 2019లో చిలకలూరిపేట ఎమ్మెల్యేగా వైసీపీ తరపున గెలిచారు. ఆమె ప్రజాసేవ కన్నా వసూళ్లపైనే ఎక్కువ దృష్టి పెట్టారు.

## సిఫార్సు లేఖలపై తెలంగాణ ప్రజాప్రతినిధుల శ్రీవారి దర్శనం

-మొదటిపేజీ తరువాయి

శ్రీ విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 25వ తారీఖున మంగళవారం నాడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనున్న నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబడ్డాయి. ఈ కారణంగా మార్చి 25వ తేదిన వీఐపీ బ్రేక్ దర్శనం కొరకు మార్చి 24వ తారీఖున ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని భక్తుల స్పష్టత కొరకు మరోసారి తెలియజేయడమైనది. అదేవిధంగా ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఆంధ్ర ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫార్సు లేఖలు ఇకపై శనివారం నాడు (ఆదివారం దర్శనం కొరకు) స్వీకరించబడతాయని కూడా టీటీడీ గతంలోనే స్పష్టం చేసింది. అయితే మార్చి 30వ తారీఖున ఆదివారంనాడు శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ కారణంగా మార్చి 29వ తారీఖున శనివారం నాడు ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని మరోసారి టీటీడీ స్పష్టం చేస్తోంది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని టిటిడికి సహకరించవలసిందిగా కోరడమైనది.

## వారిపై కఠినంగా ఉండాలి..

-మొదటిపేజీ తరువాయి

రగిల్చేలా కుట్ర చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు కోరారు. పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే వారిపై నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## ఆ విజయానికి కారణం చంద్రబాబే

-మొదటిపేజీ తరువాయి

హామీ పథకానికి ప్రధానంగా కావాల్సింది కష్టపడి పనిచేయడమే అని తెలిపారు. రాయలసీమలో నీటి కష్టాలు అధికంగా ఉండేదన్నారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమలో లేదన్నారు. మే నెలలోపూ లక్షా 55 వేల నీటి కుంటలు పూర్తి అవ్వాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వర్షాల సమయంలో లక్షా 55 వేల నీటి కుంటలు నిండితే ఒక టీఎంసీ నీల్లు వస్తాయన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్లు రాయలసీమ రతనాల సీమ అవ్వాలన్నారు. అభివృద్ధి కొందరికే పరిమితం కాదని.. అందరికీ కావాలన్నారు. ఒకే రోజు 13326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. పని చేసే సత్తా ఉందని.. పని కోసం దిశానిర్దేశం చేసే ఏ స్వార్థం లేని వ్యక్తులు కావాలన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం కోరుకున్న విధంగా.. ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు ఇచ్చిన శాఖలను బలంగా చేయాలని ఒకే రోజు 13326 గ్రామసభలు నిర్వహించి.. అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామన్నారు. పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు మంత్రివర్గం పరిపాలనా సంస్కరణలను ఆమోదించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మందికి ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామన్నారు. ఈ పథకం కింద రూ.9.5 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఉపాధి ఆర్థికత స్థిరత్వం కల్పించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందే ఉంటుందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.1600 కోట్ల వ్యయంతో రోడ్లను నిర్మించినట్లు చెప్పారు. 100 మందికిపైగా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీరుతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. లక్షా 55 వేల పంట కుంటలు నిండితే మనకు ఇబ్బంది ఉండదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం

**వినియోగదారుడి సంరక్షణ ప్రథమ కర్తవ్యంగా ప్రతి మెంబర్ తమ విధులు వ్యవహరించాలి**

**- ఎం వి ఎల్ నాగేశ్వరరావు**

**ఎనిమిది రాష్ట్రాల స్టేట్ చైర్మన్లు కలయిక ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ నాయక్**

స్వర్ణసాగరం, తెలంగాణ (లకిడికపూల్)



లకిడికపూల్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రెడ్ హిల్స్ సువర్ణ సువర్ణ ఆడిటోరియం సమావేశ మందిరంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ నాయక్, ప్రముఖ పండిత్ శర్మ, లీగల్ మెట్రోలజీ డిపార్ట్మెంట్ అధికారులు, ప్రముఖ న్యాయమూర్తి, ప్రముఖ క్రియాశీలక వక్తులు పాల్గొన్నారు. ఎన్సిఆర్సి సభ్యులు తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బాలరాజు పర్యవేక్షణలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అతిధులు. వినియోగదారుల హక్కుల్ని సంరక్షిస్తూ ఇప్పటికే 13 రాష్ట్రాలలో ఎన్సిఆర్సి విస్తరింప జరిగింది. సుమారు ఎనిమిది రాష్ట్రాల చైర్మన్లు ఈ వేడుకలో పాల్గొనడం గమనార్హం. కార్య క్రమంలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు తమ విలువైన అనుభవాలు మరియు వినియోగదారుల హక్కుల సంరక్షణకు తమ వంతు బాధ్యతలు తెలిపారు మరింత కట్టుదిట్టంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలకు ఎలాంటి హక్కులు జారీ చేయాలో తెలిపారు నానుడిగా కల్తీ సామ్రాజ్యం పెరిగిపోతుండటంతో ప్రజల ఆరోగ్యాలకు భద్రత లేకుండా పోయిందని లీగల్ మెట్రోలజీ వాపోయింది. తనిఖీలు పేరుతో వ్యవస్థ ముందుకు వెళ్లిన తతనంతరం జరగవలసిన ల్యాబ్ టెస్టులు అలసత్వం అవుతుందని రెండు తెలుగు రాష్ట్రాల కి ఒకే ల్యాబ్ ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంకి 5 ల్యాబ్లు కావాలని అడిగితే మూడు ల్యాబ్లకి అనుమతులు ఇచ్చిందని కానీ అందులో పని చేసే సిబ్బంది కొరత విపరీతంగా ఉందని తెలిపారు. ఉండాల్సింది 150 మందిని కానీ అంత సిబ్బంది అక్కడ అందుబాటు లో లేరని తెలిపారు. కల్తీ అయిన ఆహార పదార్థాలు భుజించడం వల్ల ప్రజల ఆరోగ్యాలు పాడైపోతున్నాయని వాపోయారు. దానికి మరో ఉదాహరణ తెలుపుతూ తెలంగాణలో ప్రముఖ హోటల్స్‌లో ఆహార భద్రత అధికారులు తనిఖీలు అని పత్రికల్లో టీవీల్లో ప్రచు రించిన తమకు సంబంధం లేదు అన్న ధోరణిలో వినియోగదారుడు ఉన్నాడని ఆయన అన్నారు. తనిఖీలు చేస్తున్నారు అంటే అక్కడ ఏదన్నా కల్తీ జరిగిందా అనే విధంగా వినియో గదారుల్లో చైతన్యం కల్పించాల్సిన బాధ్యత ఎన్సీఆర్సీ కి ఉందని ఆయన వాక్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాల చైర్మన్లు మాట్లాడుతూ ఫౌండర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పల్లెల్లో కూడా మరింత చైతన్య పరుస్తున్నామని సేవతో కూడిన చైతన్యం చేయడం వల్ల మరింత వినియోగదారులకు దగ్గరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫౌండర్ కం చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ 13 రాష్ట్రాల్లో ఇప్పటికే సేవలు అందిస్తున్నామని గ్రామాల వరకు కూడా తమ సేవలో విస్తరింపజేసి కార్యచరణలో ఉన్నామని ఆయన అన్నా రు. వినియోగదారుడు ఏ విధంగా మోసపోకూడదని ప్రతి మెంబర్ తమ విధులు కర్తవ్యం గా నిర్వహించాలని ఆయన అన్నారు. కార్యక్రమా అనంతరం ఎమ్మెల్సీ నాయక్ చేతుల మీదుగా వివిధ రాష్ట్రాలలో వినియోగదారుల్ని చైతన్య పరుస్తున్న ఎన్సీఆర్సి మెంబర్స్‌కి ప్రోత్సాహక బహుమతులతో సత్కరించారు.

# దిగువమాఘంలో అమర్ రాజా సంస్థ వారి నుండి మా భూములు మాకు ఇప్పించండి.

**బాధితులు గోపికృష్ణ, డాక్టర్ వైవి హరిష్ చంద్ర.**

**తవణంపల్లి స్వర్ణసాగరం మార్చి 22.**

చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలంలో గల అమర్ రాజా, రాజన్న ట్రస్ట్ పేరుతో మా భూములు లాక్కున్నారని తమకు న్యాయం చేయాలని తవణంపల్లి మండలం దిగువ మాఘం గ్రామానికి చెందిన గోపికృష్ణ, డాక్టర్ వైవి హరిష్ చంద్రలు తవణం పల్లె ప్రెస్ క్లబ్ నందు మీడియాను ఆశ్రయించారు. శనివారం తవణంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితుడు గోపికృష్ణ మాట్లాడుతూ తమ తాతల కాలం నుంచి ఉన్న ఒక ఎకరా 50సెంట్లు భూమిలో వ్యవసాయం చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నామని తెలిపారు.. తమ భూమిలోని అమర్ రాజా స్కూల్ భవనం నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని యాజమాన్యానికి తెలిపిన పట్టించుకోలేదని వాపోయారు. కనీసం నష్టపరిహారం చెల్లించాలంటూ రెవెన్యూ అధికారులకు విన్నవించడంతో 2018 సంవత్సరంలో 145




సెక్షన్ విధించారని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కూడా వినితి చేయడం జరిగిందన్నారు.145 సెక్షన్ ను ఎత్తివేసి నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. లోకాయుక్తను ఆశ్రయించడంతో విజిలెన్స్ అధికారులు కూడా దీనిపై చర్యలు తీసుకోవాలని నివేదికలు ఇచ్చినప్పటికీ రెవిన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని వాపోయారు. అలాగే డాక్టర్ హరిశ్ చంద్ర మాట్లాడుతూ, తమకు ఉన్న ఒక ఎకరం 30 సెంట్ల భూమి ఉందని భూమికి తక్కువ పరిహారం ఇస్తామంటే నాకు డబ్బులు వద్దు అంత భూమి నాకు ఇవ్వండని తెలిపామని ఇంతవరకు అధికారులు న్యాయం చేయలేదని వపోయారు. గ్రామంలోని ఇంకా దీపా, వికాస్, నరేంద్రబాబులు భూములను కోల్పోయారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. మూడు పర్యాయాలుగా ప్రభుత్వం తమను వేధిస్తుందని మీడియా ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వమైన తమను కాపాడాలని లేకుంటే తమకు మరణమే శరణ్యమని ఆవేదనను వెల్లబుచ్చారు.

# దళితులకు ఇల్లు స్మశాన వాటిక లేని గ్రామాలు ఉండకూడదు వారితో పాటు బీసీలకు కూడా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





**మడకశిర స్వర్ణ సాగరం మార్చి 22**

మడకశిర ఆర్ అండ్ బి వసతి గృహం నందు ఐదు మండలాల ఎమ్మార్వో మరియు ఎంపీడీఓ ల సమావేశంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అధికారులతో నియోజకవర్గంలో ఉన్న పార్టీలకు అతీతంగా ప్రతి పేదలకు ఇల్లు మంజూరు చేయాలి. పొజిషన్ సర్టిఫికెట్లకు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు. రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే హెచ్చరిక. ముఖ్యంగా గ్రామాల్లో పేదలకు పొజిషన్ సర్టిఫికెట్ జారీ విషయంలో వీఆర్వోలు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని ఇళ్ల మంజూరు విషయంలో ఎవరైనా పేదల దగ్గర డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది ని హెచ్చరించారు. పట్టా లేని ప్రతి పేదవానికి ఇళ్ల పట్టా ఇచ్చి తీరాల్సిందేనని పేదవారి సొంతింటి కలను నెరవేర్చడానికి సహకరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి జడ్పిటిసి సభ్యులు అన్ని మండలాల కన్వీనర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారనికే ప్రజా దర్బార్- ఎమ్మెల్యే ఉగ్ర



**ప్రతి అర్జీదారుని సమస్యకు పరిష్కారం చూపాలి**

**అధికారులు సేవాదృక్పథంతో పని చేయాలి.**

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 22**

ప్రజా సమస్యలుపై వినతి పత్రాలు మరియు ఫిర్యాదులు స్వీకరించి అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలకు పరిష్కారం చూపాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్భార్లో కనిగిరి టౌన్ మరియు కనిగిరి మండలం నుంచి ప్రజలు వినతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ వినతులు ఇచ్చిన ఫిర్యాదుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా పరిష్కారం చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు విధులకు ఆటంకం కలిగించిన మహిళపైన కేసు నమోదు.

**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 22**

శుక్రవారం రాత్రి ఎస్ఐ నాగేశ్వర్ రావు బీసీ కానిస్టేబుల్స్ నరేష్ రోడ్డు పైన అడ్డంగా పెట్టిన వాహనాలకు ఫొటోస్ కొట్టి ఫైన్ విదిస్తున్న క్రమంలో రాజు తండాకు చెందిన బండికి మైనర్ బండి నడుపుతుండగా నరేష్ కానిస్టేబుల్ ఫోటో తీయగా బాణోత్ శిరీష,అనే మహిళా నువ్వు ఎలా ఫోటో తిస్తావు అని పోలీసుల పైన తిరగబడి విధులకు అటకం కలిగించినందుకు నరేష్ ఇచ్చిన దరకాస్తుపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది అని డోర్నకల్ సీఐ బి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు

# 24 నసిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ధర్నా

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 22**



ఇటీవల సిపిఎం ఆధ్వర్యంలో మండలంలో ప్రజా సమస్యలపై చైతన్య యాత్ర నిర్వహించడం జరిగింది.ఆయా గ్రామాలలో నెలకొన్న అనేక సమస్యలుతమ దృష్టికి రావడంతో పరిష్కారం నిమిత్తం 24 సోమవారంఉదయం 10 గంటలకు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య తెలిపారు ఈ ధర్నాలు మండల శాఖ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు సానుభూతిపరులు ప్రజలు పాల్గొని ధర్నా జయప్రదం చేయాలని కోరారు

# కూటమి పాలన ద్వారా గిరిజన సమస్యలు పరిష్కారం



**సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి**

**ముత్తుకూరు స్వర్ణసాగరంమార్చి 22**

కూటమి పాలన ద్వారా గిరిజనుల సమస్యలు పరిష్కారం అవుతాయని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పేర్కొన్నారు

మండలంలోని తాళ్లపూడి పంచాయతీ మజార బసరాల దిబ్బ గిరిజన కాలనీ సందర్శించారు.మాజీ వైఎస్ఆర్సిపి రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి సొంత ఊరు దత్తత తీసుకున్నప్పటికీ అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు.20 కుటుంబాల గిరిజనులకురేషన్ కార్డు గానికనీసం రోడ్డు సదుపాయం కూడా లేదనిఅన్నారు.గత ఐదు సంవత్సరాల కాలంలో మాజీ మంత్రి వీరికి కనీస వసతులు ఏర్పాటు చేయడంలో విఫలమైనట్లు తెలిపారుకూటమిపాలనలో గిరిజన సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కాలనీ సందర్శించిన వారిలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడుముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం బోలా అశోక్ చందూరి శ్రీహరి చిన్న రెహమాన్ జనసైనికులు పాల్గొన్నారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# వారపు సంతకు వచ్చే వాహనదారులు ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠినచర్యలు

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 22**



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో శనివారం జరిగే వారపు సంతకు వాహన దారులు వ్యాపారస్థులు తమ వాహనాలను ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు శనివారం వారపు సంతను సందరర్శించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న వాహన దారులను హెచ్చరించారు అలాగే సంత రోజున మండలం నుండి వచ్చే మహిళలు శనివారం సంతలో నగదు సెల్ ఫోన్ లు పోగొట్టు కుంటున్నారని మహిళలు జాగ్రత్తగా సెల్ ఫోన్ లు నగదు జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు సంతకు వచ్చే వాహన దారులతో అయన మాట్లాడుతూ సంత రోజున మండలం నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలని ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్సై రామచంద్ర రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేంద్ర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పిల్లల సంరక్షణ విద్యపై అత్యంత అవగాహన పెంచుకోవాలి



**సి డి పి ఓ శ్యామ్ సుగుణ కుమారి**

**గుడిపాల స్వర్ణ సాగరం మార్చి 22**

గుడిపాల అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు సంరక్షణ వారి విద్యపై అంగన్వాడి టీచర్లకు అత్యంత అవగాహన ఇప్పించడమే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని సిడిపిఓ శ్యామ్ సుగుణ కుమారి తెలిపారు. గుడిపాల మండలంలోని శ్రీరంగపల్లి జడ్పీ హైస్కూల్ ఆవరణంలో అంగన్వాడి సూపర్వైజర్లు తోయజాక్షి, పుష్ప ల ఆధ్వర్యంలో మూడు రోజులు నిర్వహించిన 70 అంగన్వాడి టీచర్లకు అవగాహన సదస్సు జరిగింది. శనివారం ముగింపు కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ2023 లో ఢిల్లీలో మంత్రి శృతి రాణి ప్రవేశపెట్టిన చట్టం ప్రకారం2030 నాటికి అన్ని కేంద్రాలలో నాణ్యమైన బాల్యం అభివృద్ధి సంరక్షణ, సావత్రిక విద్యపై అవగాహన సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అలాగే 3 సంవత్సరం 6 సంవత్సరాల పిల్లలకు85% మెదడు పెరుగుదల మొదటి దశలో సంభవిస్తుందన్నారు ఈ వయసు పిల్లలకు ఈసీసీఈ కూడా ప్రతి నెల మొదటి బుధవారం అంగన్ కేంద్రాలలో నిర్వహిస్తారని పిల్లలు ఎదుగుదల పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు . తక్కువ ఎదుగుదల ఉన్నవారికి తీసు కోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత అంగన్వాడీలదే అన్నా రు .బాల్యంలో ఉన్నపిల్లల జీవితానికి గురించి తెలియజేయడం అంగన్వాడీలదే అన్నారు

# ఎస్సీ హాస్టల్ ను ఇతర ప్రాంతాలకు తరలించే ఆలోచనను విరమించుకోవాలి



**సిపిఐ మండల కార్యదర్శి రామారావు**

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 22**

కనిగిరి స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎస్సీ విద్యార్థులకు సంబంధించి ఎస్సీ హాస్టల్ ను వేరే ప్రాంతానికి తరలించే ఆలోచనను విరమించాలని సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. నియోజకవర్గంలోని ఎస్సీ విద్యార్థులు చదువుకోటానికి ఉన్న ఒకే ఒక్క ఎస్సీ హాస్టల్ ను వేరే ప్రాంతానికి తరలించాలని ప్రభుత్వం, అధికారులు ఆలోచిస్తున్నారని ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా కనిగిరిలో ఎస్సీ హాస్టల్ నిర్వహించబడుతుందని ఉన్నపలంగా హాస్టల్ వేరొక ప్రాంతానికి తరలిస్తే నియోజకవర్గం లోని ఎస్సీ విద్యార్థులు వారి ఉన్నత చదువులు చదువుకునే అవకాశాన్ని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఎస్సీ హాస్టల్ ను కనిగిరిలోనే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటియుసి నాయకులు ఖాసింపీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పట్టణ కన్వీనర్ గూడూరు సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమైన మైలురాయిని అధిగమించిన శ్రీసిటీ-కొబెల్కో పరిశ్రమ





## - 20000వ ఎక్స్కవేటర్ ఉత్పత్తి విడుదల

శ్రీసిటీ,స్వర్ణ సాగరం మార్చి 22, 2025:

నిర్మాణ పరికరాల తయారీ దిగ్గజ కంపెనీ కోబెల్కో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఇండియా (KCEI), దాని అత్యాధునిక శ్రీసిటీ ప్లాంట్ లో 20,000వ SK-220 ఎక్స్కవేటర్ ఉత్పత్తితో ఒక ప్రధాన మైలురాయిని అధిగమించింది. దీనిని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం కంపెనీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ అద్భుత విజయం పట్ల KCEIకి ఆయన అభినందనలు తెలిపారు. KCEI వృద్ధి శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ మరియు ఆంధ్రప్రదేశ్ పెట్టుబడి అనుకూల విధానాలు, వ్యాపార సౌలభ్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, KCEI సేల్స్ & మార్కెటింగ్ డైరెక్టర్, డివిజన్ హెడ్ మోసెస్ సమక్షంలో KCEI ఎండీ & సీఈఓ టకేమిచి హిరకావా లాంఛనంగా 20,000వ ఎక్స్కవేటర్ ను విడుదల చేసి, దానిని తమ ప్రధాన కస్టమర్ KNRకన్స్ట్రక్షన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.జలంధర్ రెడ్డి కి అందజేశారు. KCEI 20,000వ ఎక్స్కవేటర్ విడుదల పట్ల టకేమిచి హిరాకావా సంతోషం వ్యక్తం చేశాడు. ఈ మైలురాయి KCEI వేగవంతమైన వృద్ధిని మరియు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సేవలందించడంలో సంస్థ నిబద్ధతను సూచిస్తుందన్నారు. తమ బృందం కృషిని ప్రశంసించిన ఆయన, నాణ్యత, ఆవిష్కరణలు, కస్టమర్ సంతృప్తి పట్ల కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాటించాడు. భారతదేశ మౌళిక సదుపాయాల వృద్ధికి తమ భాగస్వామ్యాన్ని హైలైట్ చేశాడు. KCEI ప్రారంభమైనప్పటి నుండి తన అమూల్యమైన సహకారం, మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నారంటూ శ్రీసిటీ ఎండీకి కృతజ్ఞతలు తెలిపారు. KCEI ఉత్పత్తుల నాణ్యత, ఇంధన సామర్థ్యాన్ని ప్రశంసించిన జలంధర్ రెడ్డి 20,000వ యూనిట్ను అందుకోవడం గర్వంగా ఉందన్నారు.KCEI బృందాన్నిఅభినందించిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ మైలురాయి వారి తయారీ నైపుణ్యానికి,శ్రీసిటీలో అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు నిదర్శనమని పేర్కొన్నారు. ఆధునిక ఇంజినీరింగ్‌కు కేంద్రంగా శ్రీసిటీ స్థానాన్ని పటిష్టం చేస్తూ, ఆవిష్కరణలకు ఉత్ప్రేరకంగా KCEI ప్లాంట్ లో కొత్త R&D సదుపాయం ఏర్పాటును ఆయన ప్రశంసించారు. శ్రీసిటీ మొదటి జపనీస్ పెట్టుబడిదారు KCEI అని గుర్తుచేసుకుంటూ, దాని వేగవంతమైన విస్తరణతో పాటు ఆటోమోటివ్ మరియు ఇంజినీరింగ్ తయారీలో శ్రీసిటీ ఎదుగుదలను ప్రస్తావించారు. KCEI ఫ్యాక్టరీ హెడ్ %o% వైస్ ప్రెసిడెంట్ తోషియుకి తట్సుగామి ప్లాంట్ ఉత్పత్తుల శ్రేణిని వివరిస్తూ, మార్కెట్ డిమాండ్ లకు అనుగుణంగా మరిన్ని నూతన శ్రేణిలను పరిచయం చేయడానికి KCEI కట్టుబడి ఉందన్నారు. KCEI బృందం కృషి, కస్టమర్ల విశ్వాసం, విక్రేతలు, డీలర్ల మద్దతు ఈ విజయానికి కారణమని మోసెస్ పేర్కొన్నారు.2019లో 10,000వ ఎక్స్కవేటర్ మార్క్ను అధిగమించిన KCEIఅప్పటినుంచి దాని ఉత్పత్తిని రెట్టింపు చేయడం ద్వారా వేగవంతమైన వృద్ధి సాధించింది. దీని అధునాతన హైడ్రాలిక్ ఎక్స్కవేటర్ లు హైవేలు, మెట్రో రైలు, పట్టణాభివృద్ధి వంటి ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో వినియోగిస్తున్నారు. ఇంధన సామర్థ్యం, మన్నిక కలిగిన కోబెల్కో యంత్రాలు నిర్మాణం, మైనింగ్ రంగాల్లో విస్తృతంగా వినియోగంలో వుంది. ఎగుమతుల్లోనూ కీలక పాత్ర పోషిస్తోంది.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు వ్యక్తి మృతి

గుడిపాల స్వర్ణ సాగరం మార్చి22



గుడిపాల మండలంలోని చిత్తూరు చెన్నై జాతీయ రహదారి గట్రాళ్ల మిట్ట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఎస్సై రామ్మోహన్ తెలిపిన వివరాల మేరకు చెన్నై వైపు నుండి చిత్తూరు వైపుకు వెళుతున్న టయోటా కారు గుడిపాల నుండి చెన్నై వైపుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని మండలంలోని గట్రాళ్ల మిట్ట బస్టాప్ వద్ద కారు అతివేగం కారణంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న శేఖర్ సర్గునేషన్ ఇద్దరు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా తలకు తీవ్రంగా గాయపడిన సర్గొనేషన్(58) మృతి చెందినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు ఈ సందర్భంగా సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు

# కొరుటూరు దిబ్బ మీద గిరిజన కాలనీస్మశాన స్థలాన్ని పరిశీలించిన రెవిన్యూ సర్వే అధికారులు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22

మండలంలోని కొరుటూరు దిబ్బ మీద గిరిజన కాలనీ స్మశాన స్థలాన్ని శనివారం డిప్యూటీతహసిల్దార్ సర్వేయర్ బృందం స్థానిక సచివాలయం సిబ్బందితో కలిసి పరిశీలించారు ఇటీవల స్మశాన స్థలాన్ని ఆక్రమించడంతో గిరిజనులు ఈ విషయమై ఆందోళన చేశారు సిపిఎం నేతలు వీరికి మద్దతు పలికి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది దీంతో స్పందించిన తహసిల్దార్ రెవిన్యూ సర్వే బృందాన్ని స్మశానస్థల పరిశీలనకు పంపారు ఈసందర్భంగా గిరిజనులు తమ గ్రామానికి కేటాయించిన050సెంట్ల స్థలాన్ని హద్దులు చూపించాలని భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రెవెన్యూ సర్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు మొత్తం మీద స్మశాన సమస్యకు పరిష్కారం లభించనున్నట్లు తెలుస్తుంది

# అధ్యాపక వ్యవస్థకే తలమానికం కునాటి సురేష్





తలపా దామోదరం రెడ్డి

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

2024 వ సంవత్సరం లో రాష్ట్రస్థాయి గురుబ్రహ్మ అవార్డు అందుకున్న సందర్భంగా కునాటి సురేష్ ని దుశ్యాలువ తో ఘనంగా సత్కరించారుతలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థలో ఇటువంటి అధ్యాపకులు ఉండడం ఎంతో గర్వకారణం అని కూనాటి సురేష్ మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి లలో విద్యాశాఖ మంత్రుల చేతులమీదుగా రాష్ట్రపతి చేతుల మీద ఎన్నో అవార్డులు, పథకాలు, అందుకున్న ఘనత ఒక్క కూనాటి సురేష్ కి దక్కిందని, ఇటువంటి అధ్యాపకులు శ్రీకాళహస్తిలో పుట్టడం శ్రీకాళహస్తికే గర్వకారణమని కొనియాడారు,ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మునిరాజా తదితరులు పాల్గొన్నారు

# నీటిని వృధా చేయవద్దు

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 22




అంతర్జాతీయ జల దినోత్సవ పురస్కరించుకొని శనివారం కనిగిరి మండలం భూతంవారి పల్లి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జల దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో కలిసి నీటి యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ నీటిని ఎలా పొదుపు చేసుకోవాలి అంశాలు గురించి అలాగే గ్రామంలో ఉన్న ప్రజలందరూ ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు సార్డ్స్ సంస్థ ప్రతినిధులు,VDF సభ్యులు G రామిరెడ్డి,మాలకొండయ్య , వెంకటరెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించాలి -ఎ.పి.యు.డబ్ల్యు.జే. !

నెల్లూరు స్వర్ణ సాగరంమార్చి 22:

జర్నలిస్టులఅక్రెడిటేషన్ నూతన విధానాన్ని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. విజయవాడ గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు అధ్యక్షతన శనివారం .సమావేశం నిర్వహించారురాష్ట్రంలో జర్నలిస్టుల అక్రెడిటేషన్ మంజూరు విషయంలో జరుగుతున్న జాప్యంపై కార్యవర్గంలో చర్చ జరిగింది. పలు జిల్లాల ప్రతినిధులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాలుగేళ్ల పాటు జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు మంజూరు చేయలేదని, చివరికి అడ్డగోలు నిబంధనలతో జీవో జారీ చేసి , అర్హులైన సగం మందికి పైగా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ నిరాకరించారని, జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవోని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. అర్హులందరికీ అక్రెడిటేషన్ మంజూరయ్యేలా నూతన విధానాన్ని రూపొందించాలని వారు కోరారు. వెంటనే నూతన అక్రెడిటేషన్ విధానాన్ని ప్రకటించాలని కోరుతూ ఏప్రిల్ 7 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని కార్యవర్గం జిల్లా శాఖలకు పిలుపు ఇచ్చింది.శాసనసభ సమావేశాల కవరేజీకి కొన్ని మీడియా సంస్థల ప్రతినిధులకు అవకాశం ఇవ్వకపోవడం సమంజసం కాదని , అన్ని సంస్థలకు అవకాశం కల్పించాలని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు ఎ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజ్ఞప్తి చేసింది. శాసనసభలో మీడియా సలహా కమిటీ కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది.ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ చివరివారంలో ఒంగోలులో నిర్వహించాలని రాష్ట్ర కార్య వర్గం నిర్ణయించింది .అధ్యక్షత వహించిన ఐ.వి సుబ్బారావు మాట్లాడుతూ అక్రిడిటేషన్ల కోసం ఇప్పటివరకూ యూనియన్ నాయకత్వం చేసిన కృషిని వివరించారు. అక్రెడిటేషన్ల రెండో విడత పొడిగింపులో సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు.అక్రెడిటేషన్ గడు వులు పొడిగింపుల వల్ల వందలాదిమంది కొత్త జర్నలిస్టులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపట్టాలని సూచించారు. ఆ సూచన మేరకు ఏప్రిల్ 7 వ తేదీన రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయడానికి సమావేశం తీర్మానించింది. వివిధ జిల్లాలనుంచి వచ్చిన ప్రతినిధులు వారి జిల్లాల సమస్యలను వివరించారు.రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎన్నికలకు సంబంధించిన నివేదికను రాష్ట్ర ఎన్నికల అధికారి డి. సోమసుందర్ కార్యవర్గానికి నివేదించారు.రాష్ట్ర కౌన్సిల్ లో ఖాళీగా ఉన్న స్థానాలకు ఆయా జిల్లా కమిటీలు సిఫార్సు చేసిన వారిని ఆమోదించే అధికారం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు అప్పగిస్తూ సమావేశం తీర్మానించింది. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రత్యేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి యూనియన్ నాయకత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు కోరారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు స్పందిస్తూ, ముందుగా ఈ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇటీవల క్యూబా రాజధాని హవానా లోని హవానా యూనివర్సిటీలో జరిగిన అంతర్జాతీయ మీడియా సెమినార్ ఆహ్వానం మేరకు మన దేశ జర్నలిస్టుల తరుపున హాజరైన ఐజేయు అధ్యక్షులు కె శ్రీనివాసరెడ్డిని అభినందిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. యూనియన్ రాష్ట్ర మహాసభల్లోనే అనుబంధ సంఘాల ఎన్నికలు కూడా పూర్తి చేయాలని సమావేశం తీర్మానించింది.ఈ సమావేశంలో ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, జాతీయ కార్యవర్గసభ్యులు ఆలపాటి సురేష్ కుమార్, డాక్టర్ ఎం. ప్రసాద్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే జయరాజ్, కార్యదర్శి డి.నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్ జిల్లా అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, ఏపీయూడబ్ల్యూజే డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.అక్కులప్ప, రాష్ట్ర కార్యదర్శులు ఎ .జయప్రకాశ్, ఎం. శ్రీరామమూర్తి, పీ.వీ.ఎస్.వి. శివప్రసాదరావు , పి. రామసుబ్బారెడ్డి కోశాధికారి ఎ.వి.శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు.




# ప్రకటనల కేపరిమితమైన ప్రజా ప్రతినిధులు



## మాజీ మంత్రి కాకాణి విమర్శ

వెంకటాచలం స్వర్ణ సాగరం మార్చి 22

కూటమి పాలకులప్రజా ప్రతినిధులు కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైనట్లు మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణిగోవర్ధన రెడ్డి విమర్శించారు వెంకటాచల మండలంవైయస్సార్సీపీ నేతలు కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వంవైఫల్యం చెందినట్లు పేర్కొన్నారుప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.సర్వేపల్లి శాసనసభ్యులు గొలగమూడి లో మొక్కుబడి పర్యటన చూచి రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు.గత ప్రభుత్వం పాలనలో 850 కేజీల ధాన్యం రూ 25 వేలకు అమ్ముడుపోగా నేడు రూ 16 వేలకు పడిపోవడం జరిగిందన్నారు.దళారుల చేతిలో రైతులు మోసపోతున్నారని తెలిపారు.రైతాంగానికి తగిన మద్దతు ధర ఇప్పించేందుకు వైఎస్ఆర్సిపి కృషి చేస్తుందని తెలిపారువైయస్సార్సీపి నేతలను కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తే న్యాయస్థానాలను ఆశ్రయించి ప్రైవేట్ కేసులువేస్తామన్నారు.ఈ సమావేశంలో వెంకటాచలం మండల వైఎస్సార్సీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# వలసలు అరికట్టడమే ఉపాధి హామీ లక్ష్యం




పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 22.

ప్రస్తుతం వ్యవసాయ పనులు లేకపోవడం వల్ల జీవనోపాధి కోసం పేద ప్రజలు పట్టణాలకు వలస వెళ్లకుండా సొంత గ్రామాల్లోనే పని కల్పించేలా ఉపాధి హామీ పనులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య వెల్లడించారు. శనివారం మమ్మారెడ్డి గుంట గ్రామంలో ఫారం పాండ్స్ పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టి ఉపాధి హామీ పనుల ప్రాముఖ్యతను వివరించారు. దేశవతాపానికి మూగజీవాలు దాహార్తిని తీర్చుకునేలా ఫారం పాండ్స్ ఉపయోగపడతాయన్నారు. అంతేకాకుండా అత్యవసర సమయంలో సాగునీటికి తోడ్పాటు అందుతుందన్నారు. పేదల కోసం అమలు చేస్తున్న పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి నాయుడు, పరుశురాం, రవి, చంద్ర, కృష్ణమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రతో గ్రామాల అభివృద్ధి

పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 22.

విజన్ 2047లో భాగంగా స్వర్ణాంధ్రతో గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించే దిశగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ దేవా రెడ్డి నాగేంద్ర రెడ్డి వెల్లడించారు. శనివారం బంగారంపేట గ్రామ సచివాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పీ4 గ్రామసభ సర్పంచ్ దేవా రెడ్డి నాగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈగ్రామసభ ఉద్దేశం స్వర్ణాంధ్ర 2047 దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో ఉన్న 20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి దాతల భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి చేపడుతామన్నారు. టాప్ టెన్ తెలుగు ప్రవాసులు మరియు అధిక సంపన్న వ్యక్తులు, హెచ్ ఎన్ ఐ సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి శ్రీకారం చుట్టిందని వివరించారు. అందువల్ల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ లు, అధిక సంపన్నులు మాతృభూమిపై మమకారంతో గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందివ్వాలని పిలుపునిచ్చారు. గ్రామానికి సంబంధించి ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి దాతల సహకారంతో గ్రామంలోని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించి గ్రామాభివృద్ధికి తోడ్పడేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట ఒబ్బు కిషోర, అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజేష్ మరియు మహిళా పోలీస్ మోహన కుమారి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎస్సీ హాస్టల్ మూసివేయొద్దని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి.

## ప్రజా వేదికలో ఎమ్మెల్యేకి అర్జీ అందజేసిన దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రకాశం జిల్లా కార్యదర్శి పందిటి మోహన్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 22

కనిగిరి పట్టణంలో ఉన్న ఎస్సీ హాస్టల్ ను ఇతర ప్రాంతాలకు తరలించవద్దని దళిత హక్కుల పోరాట సమితి(DHPS) జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి కనిగిరి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో ఒకే ఒక్క ఎస్సి హాస్టల్ ఉన్నందున నియోజకవర్గంలో ఆరు మండలాల ఎస్సీ విద్యార్థులు ఈ ప్రాంతంలో చదువుకునేందుకు వస్తున్నారని ఈ ఎస్సీ హాస్టలను ఎక్కడికి తరలించవద్దని వారు ఎమ్మెల్యేను కోరారు.గత 46 సంవత్సరాల నుండి ఎస్సీ హాస్టల్ ఇక్కడ ఉందని ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునేందుకు ఆశ్రమం ఈ హాస్టల్ నుండి కల్పించబడిందని హాస్టల్లో తరలించినట్లయితే ఇతర హాస్టల్లో ఎస్సీలకు సీట్ల సంఖ్య తక్కువగా ఉన్నందున ఎస్సీ విద్యార్థులు నష్టపో ప్రమాదం ఉన్నది కనుక ఈ హాస్టల్ను ఎక్కడికి మార్చవద్దని ఇక్కడే అధునాత భవనాన్ని నిర్మించి ఎస్సీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారికి తోడ్పాటున అందించాలని కోరారు ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్టల్ ను అదనాతన భవనాన్ని నిర్మించి భవిష్యత్ తరాలను మెరుగైన అవసరాల దృష్ట్యా నూతన భవనాన్ని డివిజన్ స్థాయిలో నిర్మిస్తామని హాస్టల్ ఎక్కడికి తరలించడం లేదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పందిటి మహేష్, కళ్ళు వెంకట్ నారాయణ, ధర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్‌లోని ఇన్వెస్టర్లలో అవగాహన కల్పించేందుకు 'మెగా రిసా' సెమినార్ నిర్వహించిన ఏ ఎంఎఫ్ ఐ, సెబీ

విజయవాడ,22 మార్చి 2025: సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో (సెబీ) కలిసి అసోసియేషన్ ఆఫ్ మ్యుచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఏఎంఎఫ్ఐ) విజయవాడలో 'మెగా రిసా 'ను (రీజనల్ ఇన్వెస్టర్ సెమినార్ ఫర్ అవేర్‌నెస్) విజయవంతంగా నిర్వహించింది. 'మ్యుచువల్ ఫండ్ సహీ హై' అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇది నిర్వహించబడింది. ఇన్వెస్టర్లలో కీలకమైన ఆర్థిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, పూర్తి వివరాల దన్నుతో నిర్ణయాలు తీసుకునే విధానాన్ని, బాధ్యతాయుతమైన ఇన్వెస్టింగ్‌ను ప్రోత్సహించడం లక్ష్యంగా ఇది నిర్వహించబడింది.గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఎంఎల్ఏ శ్రీ గద్దె రామ్మోహన్ గారు, సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ మనోజ్ కుమార్, ఏ ఎంఎఫ్ ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు ఆర్థిక రంగ ప్రముఖులు ఇందులో పాల్గొన్నారు. అందుబాటులో ఉన్న ఇన్వెస్ట్‌మెంట్ మార్గాలు, ఆర్థిక మార్కెట్లకు సంబంధించిన వివిధ కోణాలు, మోసాల నివారణ, స్మార్ట్ ఇన్వెస్టింగ్ విధానాలపై అవగాహన కల్పించేందుకు 'ఇన్ఫార్మ్‌డ్ ఇన్వెస్టర్ సహీ హై' థీమ్‌తో ఈ సెమినార్ నిర్వహించారు. భారతదేశంలో 8వ అతి పెద్ద రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో మూడు పారిశ్రామిక కారిడార్లు, 47 స్పెషల్ ఎకనమిక్ జోన్లు, 71 శాతం వర్కింగ్ ఏజ్ ప్రజలు ఉన్నారు. ఈ వృద్ధిని గుర్తించే, ఆర్థిక అక్షరాస్యత, రిస్క్ మేనేజ్‌మెంట్ మరియు బాధ్యతాయుతమైన ఇన్వెస్టింగ్‌పై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రాంతీయంగా ఇన్వెస్టర్లకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో ఈ సెమినార్ నిర్వహించబడింది. నిపుణుల సారథ్యంలో ప్యానెల్ డిస్కషన్లు, ఇంటరాక్టివ్ సెషన్లతో పాటు ఆర్థిక అక్షరాస్యత మరింత అందుబాటులోను, ప్రభావవంతంగాను ఉండేలా రూపొందించిన కార్యక్రమాలు ఈ సందర్భంగా నిర్వహించబడ్డాయి. పరిశ్రమ దిగ్గజాలు, ఆర్థిక రంగ నిపుణులు, నియంత్రణ సంస్థల ప్రతినిధులు మొదలైన వారు పెట్టుబడి వ్యూహాలు, మార్కెట్ ధోరణులు, సంపద సృష్టిలో పూర్తి సమాచారంతో నిర్ణయాలు తీసుకోవాల్సిన ఆవశ్యకత గురించి అమూల్యమైన విషయాలను వివరించారు.

"ఆర్థిక మార్కెట్ సజావుగా, ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొని పని చేయగలిగేలా ఉండేందుకు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అనేది కీలకమైన మూలస్తంభంగా ఉంటుంది. వివిధ మార్కెట్ సైకిల్స్‌వ్యాప్తంగా పెట్టుబడులను కొనసాగిస్తూ, రిస్కులను అధిగమిస్తూ, దీర్ఘకాలంలో సంపదను నిర్మించుకోవడంలో ఇన్వెస్టర్లకు అవసరమైన పరిజ్ఞానాన్ని అందించేందుకు ఏ ఎంఎఫ్ ఐ కట్టుబడి ఉంది. ఆర్థిక అక్షరాస్యత, బాధ్యతాయుతమైన పెట్టుబడుల సంస్కృతిని పెంపొందించే దిశగా మెగా రిసా సెమినార్ ఒక కీలకమైన ముందడుగు కాగలదు. నియంత్రణ సంస్థ మద్దతుతో మ్యుచువల్ ఫండ్ పరిశ్రమ, ఇన్వెస్టర్లలో ఒక నమ్మకాన్ని కలిగిస్తోంది. మ్యుచువల్ ఫండ్ ద్వారా దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టడం కూడా భారత ఎకానమీకి చోదకశక్తిగా నిలుస్తోంది" అని ఏ ఎంఎఫ్ ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ ఎన్ చలసాని తెలిపారు.

"దీర్ఘకాలిక సంపద సృష్టి మరియు ఇన్వెస్టర్ల ప్రయోజనాల పరిరక్షణపై మదుపర్లలో అవగాహనను పెంపొందించేందుకు సెబీ కట్టుబడి ఉంది. ప్రపంచంలోనే అత్యంత పారదర్శకమైనదిగా భారతీయ మ్యుచువల్ ఫండ్ పరిశ్రమకు పేరుంది. మిగతా వారి భాగస్వామ్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడమనేది ఇన్వెస్టర్లతో నియంత్రణ సంస్థ సంబంధాలను పటిష్టం చేస్తుంది. భారత్‌లోని వర్ధమాన పట్టణాల్లోని ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంపొందిస్తుంది. మెగా రిసా ద్వారా ఆర్థిక ప్రపంచంలో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లే పరిజ్ఞానాన్ని ఇన్వెస్టర్లకు అందించాలనేది మా లక్ష్యం. పూర్తి సమాచారం ఉన్న ఇన్వెస్టరే సాధికారిక ఇన్వెస్టరవుతారు. ఆర్థిక భద్రత, దీర్ఘకాలిక స్థిరత్వానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు దోహదపడతాయి" అని సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ మనోజ్ కుమార్ తెలిపారు.

కీలకమైన సెషన్లు:"బీ ఫ్యూచర్ రెడీ: డోన్ట్ జస్ట్ సేవ్! ఇన్వెస్ట్" %-% సాంప్రదాయ పొదుపు నుంచి నిర్మాణాత్మక పెట్టుబడుల వైపు మళ్లాల్సిన ఆవశ్యకత గురించి ప్రముఖ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీల నిపుణులు వివరించారు. వివిధ పెట్టుబడి మార్గాలు, సంపద నిర్మాణ వ్యూహాల గురించి తెలిపారు.'ఇంపాక్ట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ ఆన్ ఫైనాన్షియల్ వెల్-బీయింగ్' %-% ప్రాథమిక ఆర్థిక సమ్మిళితత్వం నుంచి ఆర్థిక సాధికారత, అంతిమంగా ఆర్థిక సంక్షేమానికి పరివర్తనపై మహిళా నిపుణుల ప్రత్యేక ప్యానెల్ చర్చించింది. 'సెక్యూరిటీస్ మార్కెట్ %ఊ% యూ' %-% ఇది సెక్యూరిటీస్ మార్కెట్ స్వరూపం, పనితీరు గురించి వివరణాత్మకమైన సెషన్. రెగ్యులేటరీ నిబంధనలు, మార్కెట్లో రిస్కులు, సరైన సమాచారంతో నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశాల గురించి ఇన్వెస్టర్లకు పరిజ్ఞానాన్ని అందించడం లక్ష్యంగా ఇది నిర్వహించబడింది. 'ఫ్రాడ్స్ %ఊ% స్కామ్స్: ఎ ప్రివెన్షన్ గైడ్' %-% పోంజీ స్కీములు, అనధికారిక అడ్వైజరీ సర్వీసులు సహా సర్వసాధారణమైన పెట్టుబడి మోసాల గురించి నిపుణులు వివరించారు. అలాగే, ఆర్థిక స్కామ్‌లు, సైబర్ ముప్పుల నుంచి రక్షణ పొందేందుకు పాటించతగిన ఉత్తమ విధానాలను తెలియజేశారు. భావి ఇన్వెస్టర్లు, వేతన ఉద్యోగులు, విద్యార్థులు మొదలైన వర్గాల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సెక్యూరిటీ మార్కెట్లపై విజయవాడలో పెరుగుతున్న ఆసక్తిని ఇది ప్రతిబింబించింది. ఆర్థిక నిర్ణయాలు తీసుకునేందుకు అవసరమైన అవగాహనను పెంపొందించింది.





# నీటి నిల్వ కోసం, అధిక పంట దిగుబడి కోసం నీటి కుంటల నిర్మాణం

భట్టిప్రోలు ప్రతినిధి: వర్షాకాలంలో నీటిని ఒడిసిపట్టి పంటకు వినియోగించుకోవడం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని మరియు భూగర్భ జలాల రక్షణకు నీటి కుంటల నిర్మాణం దోహదపడుతుందని భట్టిప్రోలు మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి లలిత కుమారి నాగమల్లేశ్వరరావు జడ్పిటిసి సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి పేర్కొన్నారు. శనివారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలో దేవాదాయ భూముల్లో పంటలకోసం నీటి కుంటల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంపీపీ లలిత కుమారి మాట్లాడుతూ రైతులకు ఏటా ఆదాయం వచ్చేలా పంట సంజీవని - నీటి కుంటల నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. వీటిలో నీటిని నిల్వ చేసుకోవటంతో ద్వారా రైతులు సేద్యం చేయడంతో పాటు కుంట చుట్టు పండ్లు, కూరగాయల మొక్కలు పెంచేలా నూతన నమూనా ఉందన్నారు. బాతులు, చేపల పెంపకంకు కూడా అవకాశం ఉందని, తద్వారా రైతు అదనపు ఆదాయం సమకూర్చుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో 300 గ్రామాల్లో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో అడుగంటాయన్నారు. అందులో మన బాపట్ల జిల్లాలో 18 గ్రావాలు ఉండటం దురదృష్టకరమన్నారు. ఇప్పుడు ఏర్పాటు చేస్తున్న కుంటల ద్వారా నీరు నిల్వ ఉండి భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో ఎస్.ఎం కట రమణ మాట్లాడుతూ నీటి కుంటల నిర్మాణం చేసుకునే రైతులకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా 50వేలరూపాయలుఅందజేయడంాగుతుందన్నారు.

# 2న బయోగ్యాస్ ప్లాంట్ కు భూమి పూజ



## మంత్రి లోకేష్ అనంత్ అంబానీ రాక..

## అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 22

రిలయన్స్ కంప్రెస్ డ్ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి వచ్చే నెల రెండవ తేదీన భూమి చేయనున్న దృష్ట అందుకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచించారు.పెద్దచెర్లపల్లి దివాకరపురం సమీపంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు వచ్చే నెల 2న భూమి పూజ చేయుటకు మంత్రి లోకేష్ తో పాటు రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కుమారుడు అన్నంతో అంబానీ రానున్నారు.ఈ నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్,PR DEE శ్రీధర్ రెడ్డి ఎలక్ట్రికల్ ఏ ఈ రాజేష్ ఇన్చార్జ్ తహశీల్దార్ ధర్మ తేజ రిలయన్స్ ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంజీవని జనరిక్ మెడికల్స్ యజమాని మూర్తి జన్మదిన వేడుకలు



స్వర్ణసాగరం తవణంపల్లె మార్చ్-22

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, తవనంపల్లి మండల పరిధిలోని తడకర గ్రామవాస్తవ్యుడైన ఆర్ మూర్తి గత కొంత కాలంగా చిత్తూరులో సంజీవని జనరిక్ మెడికల్ షాప్ నడుపుతున్నారు, ఈరోజు తన పుట్టినరోజు సందర్భంగా తవణంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సెంటర్ నందు ఉన్న రోగులకు బ్రెడ్, పండ్లు అందించి, పరిసర ప్రాంతాల్లో ఉన్న నిరాశ్రయులకు, వృద్దులకు ఆహార ప్యాకెట్లు, పండ్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ భవిష్యత్తులో తనవంతు బాధ్యతగా విద్యార్థులకు, వృద్ధులకు రెట్టింపు స్థాయిలో సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో, సోంబాబు, యువరాజ్ స్వేరో, చిన్నా, అశోక్, శ్రీకాంత్, శ్రీనాథ్ కుమార్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



సీఐ ఖాజావలి

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 22

ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని కనిగిరి సిఐ ఖాజావలి తెలిపారు.శనివారం కనిగిరి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఆయన సందర్శించి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న వాహన దారులను హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చుచుకోవాలని ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీరామ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రైన్ లో గంజాయి తరలింపు



స్వర్ణ సాగరం సూళ్లూరుపేట మార్చి 22 :

రవాణాకు కొత్తదారులు ఎంచుకుంటున గంజాయి ముఠా.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గంజాయి నిర్మూలన కొరకు అడ్డుకట్ట వేసి ప్రయత్నంలో ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తుంటే పోలీసులకు పెను సవాలు మారుతూ రోజురోజుకు కొత్త కొత్త ప్రణాళికలతో కదం తొక్కుతూ అధికారులకు సవాళ్లు విసురుతున గంజాయి ముఠాలు.శనివారం దొరవారిసత్రం రైల్వే స్టేషన్ వద్ద సాంకేతిక లోపం తలెత్తడంతో ఆగిన కామాక్షితు టు యశ్వంతపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లో నుంచి అనుమానస్పద స్థితిలో ఓ బ్యాగును గుర్తుతెలియని దుండగుడు బయటకు విసిరాడు గంజాయి తనిఖీల్లో భాగంగా ఆపి ఉండొచ్చని గ్రహించిన సదరు దుండగుడు ఒక్కసారిగా నలుపు రంగులు బ్యాగులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిను ట్రైన్ లో నుంచి బయటకు విసిరాడు స్టేషన్ మాస్టర్ భయాందోళనకు గురై స్థానిక సూళ్లూరుపేట జి ఆర్ పి సిబ్బందికు సమాచారం అందించారు.హుటాహుటిన స్థానిక ఆర్పీఎఫ్ సిబ్బంది మరియు జి ఆర్ పి పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్న బ్యాగు ను సోదా చేయగా అందులో 4 కిలోల గంజాయి ఉన్నట్టు గుర్తించిన జి ఆర్ పి సిబ్బంది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న సూళ్లూరుపేట జి.ఆర్.పి.ఎస్సై.వై.చెన్నకేశవ సిబ్బంది.



# హద్దులు దాటి అసభ్యంగా.. కరెక్ట్ కాదు!

హీరోయిన్లు చాలామంది సినిమా అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఈ క్రమంలో ఛాన్సుల్ని అందుకునే విషయంలో పలు సవాళ్లు ఎదురవుతుంటాయి. కానీ నిధి అగర్వాల్ కి మాత్రం తొలి మూవీ చేసేటప్పుడు వింతైన కండీషన్ పెట్టారట. అది చూసి ఈమె షాకైందట. "మున్నా మైకేల్' మూవీతో నా కెరీర్ మొదలైంది. ఇదో బాలీవుడ్ మూవీ. టైగర్ ష్రాఫ్ హీరో. ఈ సినిమాకు ఓకే చెప్పిన తర్వాత నాతో ఓ కాంట్రాక్ట్ పై సంతకం చేయించారు. అందులో నో డేటింగ్ అనే కండీషన్ కూడా ఉంది. అంటే సినిమా పూర్తయ్యేవరకు హీరోతో నేను డేటింగ్ చేయకూడదనమాట.కాంట్రాక్ట్ మీద సంతకం పెడుతున్నప్పుడు ఇవన్నీ గమనించలే గానీ తర్వాత వీటి గురించి తెలిసి ఆశ్చర్యపోయాను' అని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తెలుగులో హరిహర వీరమల్లు, రాజాసాబ్ సినిమాలు చేస్తున్న నిధి.. ట్రోలింగ్ గురించి కూడా మాట్లాడింది. 'మంచి, చెడు చెప్పడానికి పద్ధతి ఉంది. హద్దులు దాటి అసభ్యంగా మాట్లాడటం మాత్రం సరికాదు. నేను అస్సలు ఇలాంటివి పట్టించుకోను' అని నిధి చెప్పుకొచ్చింది

# తెలుగులో సినిమా చేయకపోవడానికి కారణం అదే

పా. రంజిత్‌తో తంగలాన్ వంటి సూపర్ హిట్ అందుకున్న నటుడు చియన్ విక్రమ్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇందులో భాగంగానే ఆయన నటిస్తున్న ఒక చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. విక్రమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వీర ధీర శూరన్' ఎస్.యు.అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను హెచ్.ఆర్.పిక్చర్స్ బ్యానర్‌పై రియా శిబు నిర్మిస్తుంది. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌ను వదలగా మంచి స్పందన తెచ్చుకుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో తాజాగా తెలుగులో ప్రమోషన్స్ నిర్వహించింది చిత్రయూనిట్. ఈ వేడుకకు నటులు విక్రమ్‌తో పాటు ఎస్‌జే సూర్య వచ్చి సందడి చేశారు. అయితే వేడుకలో ఒక రిపోర్టర్ విక్రమ్‌ని అడుగుతూ.. తెలుగులో స్ట్రెయిట్ సినిమాలు ఎందుకు చేయట్లేదని అడుగుతాడు. దీనికి సమాధానంగా విక్రమ్ మాట్లాడుతూ.. దానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి మంచి కథ దొరకకపోవడం. మరోకటి.. ఇండియన్ సినిమా ఇండస్ట్రీ ప్రస్తుతం వరల్డ్ వైడ్‌గా పాకడం. పాన్ ఇండియా సినిమాల వలన నేను తమిళంలో చేసిన సినిమాను మీరు తెలుగులో ఇక్కడ చూస్తున్నారు. తెలుగులో వచ్చిన సినిమాలను నేను ఓటీటీలో తమిళంలో చూస్తున్నాను. ఇలా ఎక్కడ చేసిన చూసే భాష ఒకటే అవుతుంది కాబట్టి తెలుగులో చేయడం లేదంటూ విక్రమ్ చెప్పుకోచ్చాడు. ఈ చిత్రంలో మలయాళ విలక్షణ నటుడు సూరజ్ వెంజరముడ్‌తో పాటు ఎస్.జె.సూర్య, దుశరా విజయన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.



# 'లుసిఫర్ 2' సినిమాకి మోహన్‌లాల్ పారితోషికం ఎంతంటే.!



మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్ బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్ టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గోంటున్నాడు పృథ్వీరాజ్. అయితే ఈ సినిమాకు మోహన్ లాల్ తీసుకున్న పారితోషికం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు పృథ్వీరాజ్. ఆయన మాట్లాడుతూ.. లల్లెట్టన్ (మోహన్‌లాల్) వలనే ఈ సినిమా సాధ్యమైంది. మోహన్‌లాల్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. ఒక దర్శకుడిగా, నేను నిర్మాతల గురించి ప్రతి క్షణం ఆలోచిస్తాను. మనం ఖర్చు చేసే ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని భావిస్తాను. 'లూసిఫర్ 2: ఎంపురాన్' కోసం మోహన్‌లాల్ ఒక్క పైసా కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదు. ఆయన పారితోషికం వదులుకోవడం వల్లే ఈ సినిమా తెరకెక్కిందని చెప్పడంలో సందేహం లేదు. ఆయన రెమ్యూనరేషన్‌ను కూడా సినిమా నిర్మాణానికి ఉపయోగించాం. స్క్రీన్‌పై చూస్తే ఆ విషయం మీకు స్పష్టంగా అర్థమవుతుంది. గేమ్ ఆఫ్ థోర్న్స్ నటుడు జెరోమ్ ఫ్లిన్‌తో పాటు చాలా మంది విదేశీ నటులు ఇందులో పాల్గొన్నారు. వారంతా సినిమాకి చాలా సహకారం అందించారంటూ పృథ్వీరాజ్ చెప్పుకోచ్చాడు.

అందరూ నన్ను తెలుగమ్మాయనుకుంటారు..

# కోపం వస్తే తెలుగులోనే తిడతా!



పదిహేనేళ్ల వయసులోనే కెమెరా ముందుకు వచ్చేసింది మిల్కీ బ్యూటీ తమన్నా. హీరోయిన్‌గా ఎన్నో సినిమాలు చేసింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ఓదెల 2. ఇది 2021లో వచ్చిన ఓదెల రైల్వే స్టేషన్‌కు సీక్వెల్‌గా తెరకెక్కింది. హెబ్బా పటేల్, వశిష్ట సింహ కీలక పాత్రలు పోషించారు. సంపత్ నంది పర్యవేక్షణలో అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. శనివారం నాడు ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. ఏప్రిల్ 17న ఓదెల 2 ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో తమన్నా ముఖం రక్తసిక్తంగా కనిపిస్తోంది. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ.. అందరూ నన్ను తెలుగమ్మాయే అనుకుంటారు. నేను కూడా అలాగే ఫీలవుతాను. నాకు కోపం వచ్చినప్పుడు తెలుగే మాట్లాడతాను. తెలుగులోనే తిడతాను అని చెప్పుకొచ్చింది. ఇకపోతే ఓదెల 2 కోసం తమన్నా మాంసాహారం తినడం కూడా మనేసింది.




# యష్ 'టాక్సిక్' రిలీజ్ డేట్ ఫిక్స్

'కేజీఎఫ్' పేరుతో డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హీరో యష్ గుర్తొస్తారు. ఈ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు సినిమాలతో వీళ్ల కెరీరే మారిపోయింది. ప్రస్తుతం నీల్.. తారక్ తో మూవీ చేస్తుండగా, యష్ 'టాక్సిక్' అనే చిత్రంలో నటిస్తున్నాడు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తీస్తున్న 'టాక్సిక్'.. భారీ స్థాయిలో తీస్తున్నారు. కొన్నిరోజుల క్రితం బెంగళూరులో షూటింగ్ వల్ల ఈ మూవీ వివాదంలోనూ చిక్కుకుంది. సరే ఇవన్నీ పక్కనబెడితే ఇప్పుడు చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 19న థియేటర్లలోకి వస్తామని పేర్కొన్నారు. మార్చిలో అంటే పరీక్షల సీజన్. అయినా సరే యష్ వస్తున్నాడంటే సాహసమనే చెప్పాలి. మరోవైపు తర్వాత వారమే అంటే మార్చి 26న నాని 'ప్యారడైజ్' రిలీజ్ కానుంది. మరోవైపు రామ్ చరణ్-బుచ్చిబాబు ప్రాజెక్టుని కూడా 26నే రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. ఒకవేళ ఇది ఫిక్స్ అయితే మాత్రం 'టాక్సిక్' వల్ల చరణ్ కి కాస్త ఇబ్బంది ఉండొచ్చు. ఎందుకంటే యష్, చరణ్.. ఇద్దరివీ పాన్ ఇండియా మూవీసే. వారం గ్యాప్ లో ఈ రెండు సినిమాలు రిలీజై హిట్ అయితే పర్లేదు. లేదంటే మాత్రం ఒకరి వల్ల మరొకరికి వసూళ్లపై దెబ్బ పడే ఛాన్స్ ఉండొచ్చు.